ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
6 కరీంనగర్ బుధవారం 2 ఏప్రిల్ 2025

# మహిళలు, విద్యార్థినుల రక్షణకు ప్రత్యేక చర్యలు

**విస్తృతంగా భరోసా కల్పిస్తున్న జిల్లా షీ టీమ్**

**నెల రోజుల వ్యవధిలో రెండు కేసులు, ఏడు పెట్టి కేసులు**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేశ్ బీ గితే**





**ప్రజానావ, సిరిసిల్ల:** జిల్లాలో మహిళలు, విద్యార్థుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లా షీ టీమ్‌తో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ మహేశ్ బీ గితే పేర్కొన్నారు. ఈ క్రమంలో గడిచిన నెల రోజుల వ్యవధిలో జిల్లాలో విద్యార్థినులు, మహిళలను వేధిస్తున్న ఆకతాయిలపై రెండు కేసులు, ఏడు పెట్టి కేసులు నమోదు చేసి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు, మహిళలు అభద్రత బావనికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకొచ్చి షీ టీమ్‌కి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మహిళలు, విద్యార్థినులు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని, ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో పరిచమయమ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం ఉండాలని సూచించారు. మహిళలు తాము పనిచేసే ప్రదేశాలు, మరేక్కడ్కెనా ల్కెంగిక వేధింపులు, ర్యాగింగ్ వంటి వేధింపులకు గురైతే మౌనంగా ఉండకుండా ధ్కెర్యంగా ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# రిమ్స్ లో గ్యాస్ట్రో సేవలు ప్రారంభం



**ప్రజానావ, ఆదిలాబాద్:** ఆదిలాబాద్‌జిల్లా కేంద్రంలోని రిమ్స్‌సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో గ్యాస్ట్రో ఎంట్రనాలజీ సేవలను మంగళవారం రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జయసింగ్ రాథోడ్, రిమ్స్ ఆస్పత్రి సూపంటెండెంట్లు డాక్టర్ అశోక్ డాక్టర్ సత్యనారాయణ ఆర్ ఎం ఓ డాక్టర్ చంపత్ రావు లో ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జయసింగ్ రాథోడ్ మాట్లాడుతూ రిమ్స్ ఆస్పత్రిలో ఇప్పటివరకు మూడు రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కొత్తగా మంగళవారం గ్యాస్ట్రో ఎంట్రనాలోజి సేవలు రీమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఇప్పటివరకు న్యూరో సర్జరీ యూరాలజీ క్యాన్సర్ పిల్లల సర్జరీ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ యవత్ మాల్ నాగపూర్ ఇతర ప్రాంతాలకు ప్రజలు వెళ్ళవలసిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో అన్ని రకాల పరికరాలతో పాటు పరీక్షలతో పాటు ఆపరేషన్లకు అవసరమయ్యే అన్ని రకాల మిషన్లు అందుబాటులో ఉన్నాయని డైరెక్టర్ తెలిపారు. ప్రతి మంగళవారం,గురువారం రోజు గ్యాస్ట్రో కి సంబంధించిన వైద్యులు డాక్టర్ వివేక్ రాథోడ్, అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తారని ఆయన తెలిపారు.ఓపీ సేవలు అందుబాటులో ఉంటాయని ఆదిలాబాద్ జిల్లా ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

# కంప్యూటర్ శిక్షణ కేంద్రాలు ప్రారంభం




**ప్రజానావ, బెజ్జూర్:** బెజ్జూర్, కుంటల మాలపల్లి గ్రామాల్లో మంగళవారం మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ కోనేరు కృష్ణారావు, చేతన ఫౌండేషన్ సభ్యులు కృష్ణారావు, సురేష్‌తో కలిసి ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చేతన ఫౌండేషన్ సభ్యులు సురేష్ మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లలో అనేక సామాజిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. సిర్పూర్ నియోజకవర్గం లో 7కోట్ల రూపాయల తో ఫౌండేషన్ ద్వారా అనేక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు. కోనేరు కోనప్ప మాట్లాడుతూ... చేతన ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మారుమూల గిరిజన గ్రామాల్లో నిరుద్యోగ యువతీ యువకులు ఈ శిక్షణ కేంద్రాలను వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు శిక్షణ తీసుకోవాల్సిందిగా తెలిపారు. త్వరలో ఊట్ సారంగపల్లి (సలుగు పెల్లి), మూగవెల్లి గ్రామాలలోనూ ఈ ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొమరం మంతయ్య, మాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదె వసంతరావు, ఆదివాసీ నాయకులు సిడం సకారం, మండల అధ్యక్షులు కోరత తిరుపతి, మండల సర్మేడి కొడప శంకర్, డోకే వెంకన్న, ఏంకా అమృత, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, మాజీ ఎంపీటీసీలు లంగారి శ్రీనివాస్, ఆత్రం సాయన్న, గురజాల వెంకన్న, కొమరం లక్ష్మి, సమీక జ్యోతి, పర్వీన్ సుల్తానా, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు బషీద్ ఖాన్, నాయకులు తెలంగాణ జావిద్, కొంద్రా నరేందర్ గౌడ్, అమిరుద్దీన్, తంగడిపల్లి మహేష్, జాహీద్ హుస్సేన్, ఇంజీరి రాజారాం, కొమరం హనుమంతు, కార్పేత రమేష్, రేణిగుంట్ల సంతోష్, రహమత్ ఖాన్, పొరుతిటి రవి, కాటేల గుండయ్య, సిడం హనుమంతు, తలాంటి తిరుపతి, ఆలం అనిల్, చంద్రశేఖర్, శంకర్, బుజాడి శేఖర్, బి తులసి రామ్ వివిధ గ్రామాల ప్రజలు మహిళలు నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


# సన్న బియ్యం పేదవారికి చేరాలి



**ప్రజానావ, మంచిర్యాల:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పేదవారికి చేరాలని వారి ఆకలి తీరాలని మంగళవారం జిల్లాలోని నస్పూర్ మండలంలో 3217005, 3217012 నెంబర్లు గల చౌక ధర దుకాణంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మరావుతో కలసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. సంబంధిత అధికారులు సమన్వయంతో ప్రతి లబ్ధిదారుడికి సన్న బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చౌక ధరల దుకాణం నిర్వాహకులు సంబంధిత అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సన్న బియ్యం

**ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్**



**ప్రజానావ, కాగజ్ నగర్ :** జిల్లాలో అర్హత గల ప్రతి పేదవారికి సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్ అన్నారు. మంగళవారం కాగజ్ నగర్ పట్టణంలో సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, తహసిల్దార్‌తొ కలిసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ అర్హులైన పేదవారికి కడుపు నిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సన్నబియ్యం చేరాలన్న చారిత్రాత్మక పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. ప్రజా సంక్షేమంలో భాగంగా 6 గ్యారంటీ పథకాలతో మహిళలకు పెద్దపీట వేస్తూ మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో రాజీవ్ యువ వికాసం, అర్హులైన పేదవారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తుందని అన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను అధికార యంత్రాంగం సమన్వయంతో జిల్లాలో సమర్ధవంతంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్ కుమార్, మాజీ జడ్పీ చైర్మన్ సీడం గణపతి, మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగిర్, నాయకులు షబ్బీర్, శరత్ ముదిరాజ్, అబ్దుల్ ముబీన్, జావీద్ మల్నాస్, రేషన్ షాపు డీలర్లు ఉమేష్ బంగ్, లడ్డు బాబు, తూడూరు విజయ్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్రను విజవంతం చేయాలి

**మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ రావ్**

**ప్రజానావ, జైనూర్:** జైనూర్ మండల కేంద్రంలో కుమ్రాం భీం జిల్లా డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావ్ ఆదేశాలతో మేరకు కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్దుల్ ముఖిద్ అధ్యక్షతన 'జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్' మండల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వనాథ్ రావ్ హాజరై మాట్లాడారు. జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమం విజవంతం చేసి ఈ కార్యక్రమం ద్వారా గ్రామ గ్రామాన పాదయాత్రలు నిర్వహించి జై బాపు..జై భీమ్.. జై సంవిదాన్ గురించి ప్రజలకు వివరించాలని కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జైనూర్ మండల ఉపాధ్యక్షుడు పెందోర్ ప్రకాష్, మాజీ ఎంపీపీ మెస్రం అంబాజీరావ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుద్దాల శ్రీనివాస్ ,చిర్లే లక్ష్మణ్ ,షెడ్మేకి నాగోరావ్, దండుగుల మహేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు సుద్దాల ఆనంద్, యూత్ కాంగ్రెస్ సిర్పూర్ యూ మండల అధ్యక్షుడు మెస్రం శేకు, షైక్ వసీం, చందన్ షావు, ఆత్రం ఆనంద్ రావ్ , భుజంగ్ రావ్, హైదర్,సంజీవ్,తదితరులు పాల్గొన్నారు.



# సన్న బియ్యంతో పేదవారి ఇంట ప్రతి రోజు పండగ

**ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి**



**ప్రజానావ, ఆసిఫాబాద్ :** రాష్ట్రంలోని పేదవారికి కడుపు నిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ చేస్తూ పేదవాడి ఇంత ప్రతి రోజు పండుగ వాతావరణం నెలకొల్పుతుందని ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు కోవ లక్ష్మి అన్నారు. మంగళవారం ఆసిఫాబాద్ పట్టణంలో చౌక ధరల దుకాణాలలో మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే తో కలిసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అర్హత గల ప్రతి పేదవాడి ఇంట్లో ప్రతిరోజు పండుగ వాతావరణం నెలకొల్పడంతో పాటు వారి కడుపు నిండా అన్నం పెడుతుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సన్నబియ్యం చేరాలన్న చారిత్రాత్మక పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుందని అన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుందని, అర్హులైన పేదవారి కడుపు నిండుతుందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను అధికార యంత్రాంగం తో కలిసి జిల్లాలో సమర్ధవంతంగా అమలు చేస్తూ అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందించేందుకు సమిష్టిగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉప తహసిల్దార్ పోచయ్య, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రేగుంట కేశవరావు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు అండగా ఉంటాం

**సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్.. ప్లీనరీ సమావేశం పోస్టర్ ఆవిష్కరణ**



**ప్రజానావ, సికింద్రాబాద్:** తెలంగాణా ఉద్యమకారులకు తాము అండగా నిలుస్తామని, వారి సాధక బాధకాలపై ఉద్యమ నాయకుడిగా తనకు పూర్తి అవగాహన ఉందని సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డా.చీమ శ్రీనివాస్ ఆదేశానుసారం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశం ఉద్యమకారులకు 250 గజాల స్థలం 25 వేల పెన్షన్స్ సౌకర్యంతో పాటు సంక్షేమం బోర్డు. వీటిని వెంటనే ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ఏప్రిల్ 21న జరగబోయే ప్లీనరీ సమావేశ సంబంధించిన పోస్టర్ రిలీజ్ కార్యక్రమాన్ని మంగళవారం ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లూరి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సీతాఫలమండీలో జరిగింది. ఈ కార్యక్రమానికి పద్మారావు గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యులు జానకి రెడ్డి, రాంబాబు ముదిరాజ్, దయానంద్ గంగాపుత్ర, జగన్ యాదవ్, ఆర్కే భూపాల్, లక్ష్మణ్, నరసింహ చారి, అమర్, సత్తన్న, నాగరాజు,శివ్ నేత, రాజేష్, లలిత, సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

